క్లుప్తంగా

'స్పందన'కు 5 అర్జీలు

రేపల్లె రూరల్: స్థానిక ఆర్డీఓ కార్యాలయంలో సోమవారం జరిగిన స్పందన కార్యక్రమానికి ఐదు అర్జీలు అందినట్లు ఆర్డీవో జగన్నాథం పార్థసారథి తెలిపారు. ప్రజల నుంచి అర్జీలు స్వీకరించిన ఆయన సర్వే కోసం 1, డ్రెయినేజ్ సమస్యపై 1, శ్మశాన వాటిక సమస్య పరిష్కారానికి 1, చెరువు పూడిక తీతకోసం 1, నివేశన స్థల ఆక్రమణ తొలగింపునకు 1 చొప్పున అర్జీలు అందాయని తెలిపారు. సమస్యలను పరిశీలించి, పరిష్కరిస్తామన్నారు.

రేపల్లె తహసీల్దారు బాధ్యతల స్వీకరణ



రేపల్లె రూరల్: రేపల్లె తహసీల్దారుగా జి.శ్రీచరణ్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. బాపట్ల ఆర్డీవో కార్యాలయంలో అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్‌గా విధులు నిర్వహిస్తూ సాధారణ బదిలీపై ఆయన రేపల్లెకు వచ్చారు. బాధ్యతలు స్వీకరించిన తహసీల్దారు చరణ్‌కు కార్యాలయ సిబ్బంది పుష్పగుచ్ఛాలు అందజేసి, శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలు దళారులను ఆశ్రయించి మోసపోవద్దని, అధికారులను మాత్రమే సంప్రదించాలని సూచించారు.

క్విజ్ పోటీల్లో విద్యార్థుల ప్రతిభ

రేపల్లె రూరల్: పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యాశాఖ, టాటా కమ్యూనికేషన్ సర్వీస్ సంయుక్త ఆధ్వర్యంలో సోమవారం విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించారు. మండల నోడల్ సైన్స్ ఆఫీసర్ లచ్చి కోటేశ్వరరావు సమన్వయ కర్తగా వ్యవహరించారు. వడ్డీవారిపాలేనికి చెందిన సావిత్రి గణేష్ జెడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఉయ్యూరు శ్రావ్య, కె.లక్ష్మీ లాస్య ప్రథమ, ద్వితీయ స్థానాలు సాధించారు. పిరాట్లంక జెడ్పీ హైస్కూలు విద్యార్థి ఎం.అభిషేక్ పాల్ తృతీయ స్థానంలో నిలిచాడు. ప్రథమ స్థానంలో నిలిచిన శ్రావ్యను బాపట్లలో మంగళవారం నిర్వహించే జిల్లా పోటీలకు పంపనున్నట్లు తెలిపారు.

వరి పైరుపై మూషికాల దాడి

- ఆందోళన చెందుతున్న అన్నదాతలు
- నివారణకు ఎకరాకు రూ.వెయ్యి నుంచి రూ.2,500 ఖర్చు



బుట్టలో పడిన ఎలుక



బుట్టల్లో పడిన ఎలుకలను బయటకు తెస్తున్న కూలీ

పిట్టలవానిపాలెం: వరి పైరులో ఎలుకల బెడద అధికమైందని అన్నదాతలు ఆందోళన చెందుతున్నారు. వాతావరణం అనుకూలించి, వరిచేలు పిలకలు తొడిగి దుబ్బు చేస్తున్నాయనుకుంటుంటే ఎలుకలు వరి మూనలను నాశనం చేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ ఏడాది ఎలుకల వల్ల ఎకరానికి పది బస్తాల వరకు నష్టం వాటిల్లుతుందని రైతులు అంటున్నారు. పొగ పెట్టడం, రసాయనిక మందు, బుట్టలు ఉపయోగించి ఎలుకల నివారణ చర్యలు తీసుకుంటున్నారు. రసాయనిక మందు అయితే నూకలకు నూనె, మందు తగిన మోతాదులో కలిపి పొట్లాలు కట్టి పొలాల్లోని గట్లపై ఉండే ఎలుకల బొరియల వద్ద ఉంచుతారు. ఎలుక బుట్టలలో ధాన్యం గింజలు ఉంచి ఎలుకల సంచరించే గట్ల వెంబడి పొలం మధ్యలోనూ ఉంచుతారు. ఇక ఎలుకలు తిరగాడే ప్రాంతాలు గుర్తించి అక్కడ కొంత మేర తవ్వి కుండలో గడ్డి ఉంచి నిప్పు పెట్టి పొగవచ్చేలా చేసి కన్నం వద్ద ఉంచుతారు. ఆ పొగకు కన్నంలో ఉన్న ఎలుక ఊపిరాడక చనిపోతుంది. ఎలుకలు ఉండే ప్రాంతంలో లోతుగా కన్నం తవ్వి చేతితో పట్టుకుని చంపేస్తారు. ఇలా చంపితే ఒక్కొక్క ఎలుకకు రూ.70 నుంచి రూ.80 తీసుకుంటున్నారు కూలీలు. మండలంలో ఈ ఏడాది ఖరీఫ్‌లో 11,500 ఎకరాలలో వరి సాగు చేశారు. పిట్టలవానిపాలెం, ఖాజీపాలెం, కొత్తపాలెం, సంగుపాలెం, కోడూరు, భవనంవారిపాలెం, కోమలి, అల్లూరు, అలకాపురం గ్రామాలలో వరి పంటలో ఎలుకల ఉధృతి అధికంగా ఉంది. ఎలుకలు పట్టేందుకు ఎకరానికి రూ.1000 నుంచి రూ.2500 వరకు బేర మాడుతున్నారు కొందరు.

మందు పంపిణీ చేస్తాం



సార్వా సీజన్‌లో ఎలుకల నివారణకు బ్రొమోడయోలిన్ మందును రైతులకు పంపిణీ చేస్తాం. ఈ మందును అన్ని ఆర్‌బీకేల ద్వారా పంపిణీ చేసేందుకు చర్యలు తీసుకుంటాం. రైతులందరూ సామూహికంగా ఎలుకల నివారణ చర్యలు చేపడితే ఫలితం ఉంటుంది. మందు కలిపిన నూకలను పొట్లాలుగా కట్టి, పొలం గట్లపైనా.. దిబ్బలపైనా, కన్నాలలో పెడితే తిన్న ఎలుకలు మరణిస్తాయి.

–సీహెచ్ సత్యానంద్, వ్యవసాయాధికారి, పీవీపాలెం

ఘనంగా గణనాథుడి నిమజ్జనోత్సవం



అడవులదీవిలో గణనాథుడి ఊరేగింపు



లడ్డూ ప్రసాదాన్ని కైవశం చేసుకున్న భక్తులు

వెల్లటూరు(భట్టిప్రోలు): వెల్లటూరు గ్రామం కట్లమ్మ తల్లి దేవాలయంలో ఏర్పాటు చేసిన గణనాథుడి నిమజ్జనోత్సవం సోమవారం ఘనంగా నిర్వహించారు. స్వామి వారి లడ్డు ప్రసాదాలను గ్రామానికి చెందిన కొల్లి రమేష్ చౌదరి, పరిశ రాంబాబు, ఎన్ఎస్‌సీ బోస్, పిన్నమనేని కోటేశ్వరరావు, వెనిగళ్ల సాంబయ్యలు వరుసగా రూ. 8,116, రూ.5,116, రూ.4,116, రూ.3,116, రూ.2,116లకు కైవశం చేసుకున్నారు. పూజా కార్యక్రమాలను అర్చకులు క్రోవి రామకృష్ణ శాస్త్రోక్తంగా నిర్వహించారు.

వైభవంగా గణేష్ విగ్రహాల నిమజ్జనం

కర్లపాలెం: ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని పంటలు బాగా పండాలని ఎమ్మెల్యే కోన రఘుపతి కోరుకున్నారు. చవితి వేడుకలలో భాగంగా గత ఎనిమిది రోజులుగా పూజలందుకుంటున్న గణేషుని విగ్రహాలకు సోమవారం ఆయన పూజలు చేశారు. కర్లపాలెం పంచాయతీలోని బంగారురెడ్డిపాలెం, పాపిరెడ్డిపాలెం గ్రామాలలో పూజలందుకున్న గణేషుని విగ్రహాలకు తుంగభద్ర డ్రెయిన్‌లో నిమజ్జన కార్యక్రమం నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని, స్వామివారి తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. బాపట్ల ఏఎంసీ చైర్మన్ దొంతిబోయిన సీతారామిరెడ్డి, జెడ్పీటీసీ పిట్ల వేణుగోపాల్‌రెడ్డి, పార్టీ మండలాధ్యక్షుడు యల్లావుల ఏడుకొండలు, నాయకులు ఆట్ల నాగేశ్వరరెడ్డి, ఆట్ల హరిబాబురెడ్డి, పిట్ల వసంతరెడ్డి పాల్గొన్నారు.

వైభవంగా నిమజ్జనోత్సవాలు

నిజాంపట్నం: వినాయక చవితి గణేష నిమజ్జనోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. అడవులదీవి గ్రామంలో శ్రీ పొట్టి శ్రీరాములు ఆర్యవైశ్య యువజన సంఘం ఆధ్వర్యంలో నెలకొల్పిన గణనాథుడి విగ్రహానికి గ్రామంలో ఊరేగింపు నిర్వహించారు. రహదారి వెంబడి భక్తులు స్వామివారి విగ్రహానికి హారతులు పట్టారు. అన్న సంతర్పణ నిర్వహించారు. లడ్డూ వేలంపాట ఉత్సాహంగా సాగింది. పెనుమూడి కృష్ణానది రేవు వద్ద నిమజ్జనం కావించారు.

హైందవ సాంప్రదాయాలను పరిరక్షించుకోవాలి

- సమరసత సేవా ఫౌండేషన్ జిల్లా ధర్మప్రచారక్ హేమశంకరరావు



కరపత్రాలను పంపిణీ చేస్తున్న హేమశంకరరావు

నిజాంపట్నం: హైందవ సాంప్రదాయాలను పరిరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని సమరసత సేవా ఫౌండేషన్ జిల్లా ధర్మ ప్రచారక్ జంజనం హేమశంకరరావు అన్నారు. మండలంలోని నిజాంపట్నం, పల్లపట్ల, గోకర్ణమఠం గ్రామాలలో సోమవారం ధర్మప్రచార కార్యక్రమం నిర్వహించారు. భగవద్గీతలో ప్రతి అంశం ఆచరణీయమని, గీతలోని సారాన్ని గ్రహించి మానవుడు తమ జీవితాన్ని సాగించాలని సూచించారు. కరపత్రాలు, స్టిక్కర్లులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మహిళా కన్వీనర్ బొడ్డు కృష్ణకుమారి, సబ్‌డివిజన్ ధర్మ ప్రచారక్ అక్కల సుబ్బారెడ్డి, నారాయణ, తిరుమల, ధనలక్ష్మి పాల్గొన్నారు.

ఉత్సాహంగా నియోజకవర్గ స్కూల్ గేమ్స్ ఎంపికలు



నియోజకవర్గ జట్టుకు ఎంపికైన విద్యార్థినులు

రేపల్లె రూరల్: పట్టణంలోని మౌంట్ ఫోర్ట్ హైస్కూలు గ్రౌండ్‌లో రేపల్లె నియోజకవర్గస్థాయి స్కూల్ గేమ్స్ టోర్నమెంట్ సోమవారం జరిగింది. మండల స్పోర్ట్స్ కో–ఆర్డినేటర్ యడ్ల రమేష్‌బాబు మాట్లాడుతూ కబడ్డీ, ఖోఖో, టెన్నీకాయిట్, వాలీబాల్, త్రోబాల్, బాల్‌బ్యాడ్మింటన్, షటిల్, యోగా, అథ్లెటిక్స్ విభాగాలలో బాలికలకు అండర్–14, అండర్–17 విభాగాలలో ఎంపికలు నిర్వహించామన్నారు. బాలుర విభాగంలో ఈ నెల 26న మంగళవారం ఎంపికలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పీఈటీలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఆత్మహత్యా యత్నానికి పాల్పడిన వ్యక్తి మృతి

కొల్లూరు: పురుగు మందు సేవించి ఆత్మహత్యా యత్నానికి పాల్పడిన వ్యక్తి చికిత్స పొందుతూ మృతి చెందిన ఘటన సోమవారం చోటుచేసుకుంది. పోలీసుల కథనం మేరకు.. మండలంలోని పోతార్లంకకు చెందిన శేరు మరియబాబు (40)కు వివాహమై భార్య, ముగ్గురు పిల్లలున్నారు. కొద్ది రోజుల క్రితం భార్య ఓ బిడ్డను తీసుకుని పుట్టింటికి వెళ్లింది. ఆమెను తిరిగి తీసుకువచ్చేందుకు ప్రయత్నించినప్పటికీ రాకపోవడంతో మరియబాబు మనస్థాపానికి గురయ్యాడు. ఆదివారం ఉదయం ఇంట్లో ఎవరూ లేని సమయంలో కలుపు నివారణ మందు తాగాడు. అపస్మారక స్థితికి చేరుకున్న అతనిని కుటుంబసభ్యులు గమనించి, వైద్యసేవల నిమిత్తం గుంటూరు వైద్యశాలకు తరలించారు. చికిత్స పొందుతున్న అతను పరిస్థితి విషమించడంతో సోమవారం మరణించాడు. వైద్యశాల నుంచి అందిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు జరుపుతున్నట్లు ఏఎస్ఐ వై.అర్జున్ తెలిపారు.

అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించాలి




వినతిపత్రం అందజేస్తున్న ఏఐటీయూసీ నాయకులు

రేపల్లె రూరల్: అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించాలని ఏఐటీయూసీ రాష్ట్ర సమితి సభ్యుడు పి.నాగాంజనేయులు, సీపీఐ రేపల్లె ఏరియా కార్యదర్శి గొట్టుముక్కల బాలాజీ ప్రభుత్వాన్ని కోరారు. తమ సమస్యల పరిష్కారానికి అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ నిరసన కార్యక్రమం తలపెట్టింది. ఇందుకు హాజరవుతున్న అంగన్‌వాడీల అరెస్టుకు నిరసనగా తహసీల్దారు కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ దుర్గాప్రసాద్‌కు సోమవారం వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ నాయకులు కనకదుర్గ, అరుణశ్రీ, నాగలక్ష్మి, బాజ్జీ, నాంచారమ్మ, విజయ, కోటేశ్వరమ్మ, వేమూరు నియోజకవర్గం ఎఐటియుసి నాయకులు బండారు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు. పట్టణంలోని బస్టాండు సెంటరులో నిరసన కార్యక్రమం నిర్వహించారు. మానవహారంగా నిలబడి సమస్యలు పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు మణిలాల్, ఏపీ అంగన్‌వాడీ వర్కర్స్, హెల్పర్స్ యూనియన్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పురుగు మందు తాగి వ్యక్తి ఆత్మహత్య

బలిజేపల్లి(వేమూరు): కుటుంబ ఆర్థిక పరిస్థితుల నేపథ్యంలో పురుగు మందు తాగి అమర్తలూరు జ్ఞానరాజు(48) అనే వ్యక్తి ఆత్మహత్య చేసుకున్నాడు. పోలీసుల కథనం మేరకు.. బలిజేపల్లి గ్రామానికి చెందిన అమర్తలూరు జ్ఞానరాజు ఆదివారం రాత్రి 10 గంటల సమయంలో పురుగు మందు తాగాడు. దీనిని గమనించిన కుటుంబ సభ్యులు గుర్తించి 108 అంబులెన్స్‌లో అతనిని తెనాలి ప్రభుత్వ వైద్య శాలకు తీసుకెళ్లారు. ప్రథమ చికిత్స అనంతరం పరిస్థితి విషమయంగా ఉండటంతో.. గుంటూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. చికిత్స పొందుతూ సోమవారం తెల్లవారు జామున జ్ఞానరాజు మృతి చెందాడు. అతనికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. గతేడాది పంట సాగులో నష్టం రావడంతో పురుగు మందు తాగినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. మృత దేహానికి పోస్టుమార్టం నిర్వహించారు. కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ నాగరాజు తెలిపారు.

మృతుల కుటుంబానికి న్యాయం చేయాలి



ఆర్డీఓ కార్యాలయం ఎదుట నిరసన

రేపల్లె రూరల్: గణేష విగ్రహ నిమజ్జనంలో నీటమునిగి మృతి చెందిన ఇద్దరు యువకుల కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని సీపీఎం పట్టణ కార్యదర్శి మణిలాల్ కోరారు. మృతుల కుటుంబాలకు న్యాయం చేయాలని కోరుతూ స్థానిక ఆర్డీవో కార్యాలయం ఎదుట సీపీఎం ఆధ్వర్యంలో సోమవారం నిరసన చేపట్టారు. ఎక్స్‌గ్రేషియా రూ.10 లక్షలు ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు వై.కిషోర్, కె.ఆశీర్వాదం, కేవీ లక్ష్మణరావు, కె.రమేష్, ఆగస్టిన్, గోపి, ఎల్.వెంకట్ పాల్గొన్నారు.

వాలీబాల్‌లో విద్యార్థినుల ప్రతిభ



భట్టిప్రోలు: వేమూరు నియోజకవర్గ స్థాయి స్కూల్ గేమ్స్ ఎంపికలు చుండూరు మండలం యడ్లపల్లి జిల్లా పరిషత్ హైస్కూల్‌లో జరిగాయి. ఈ ఎంపికల్లో భట్టిప్రోలు టీఎంరావు హైస్కూల్‌కు చెందిన 12 మంది బాలికలు వాలీబాల్ నియోజకవర్గ జట్లకు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయులు చందలూరి రామకోటేశ్వరరావు సోమవారం తెలిపారు. అండర్–17 విభాగానికి షబీనా, సుధాశ్రీ, హరిత, హేమశ్రీవల్లీ, పూజ, నఫీజాబేగం, షాజీమా, అండర్–14 విభాగానికి రజియ, అక్షయ, రఫత్, షహనాజ్‌లు ఎంపికైనట్లు పేర్కొన్నారు. విద్యార్థులకు శిక్షణ ఇచ్చిన పీఈటీలు ఎండీ అనూల్‌హక్, చేబ్రోలు శ్రీనివాసరావును హెచ్ఎం రామకోటేశ్వరరావు, కరస్పాండెంట్ పి.మల్లికార్జునరావు, ఉపాధ్యాయులు అభినందించారు.

यूनियन बैंक / Union Bank of India

అమరావతి బ్రాంచి
మెయిన్ రోడ్డు, అమరావతి - 522020. పల్నాడు జిల్లా. Ph: 9324943091
ఇ-మెయిల్: ubin0800091@unionbankofindia.bank

ఇ.–వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని రూలు 8(6) నిబంధనలతో చదవబడు సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్టు, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకానికి ఇ–వేలం ప్రకటన.

సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 ప్రకారం యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, అమరావతి బ్రాంచి, పల్నాడు జిల్లా అధీకృత అధికారిగా దిగువ సంతకందారు సదరు చట్టం నందలి రూలు 8(6) ప్రకారం సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ సాధారణ ప్రజానీకమునకు ముఖ్యంగా ఋణగ్రహీత(లు)/ సహఋణదారు(లు)/ తనఖాదారు(లు)/ హామీదారు(లు) లకు నోటీసు ఇచ్చి తెలియజేయునదేమనగా బ్యాంకు వారు దిగువ పేర్కొన్న బకాయిలను, తదుపరి వడ్డీ, ఛార్జీలు మొ॥నవి తిరిగి రాబట్టుకొనుటకు వారికి హామీగా ఉంచి స్వాధీనత చేసుకోబడిన స్థిరాస్తులను క్రింద సూచించినవిధంగా ఇ–వేలం ద్వారా బ్యాంకు వారిచే అమ్ముటకు నిర్ణయించటమైనది. దిగువ స్థిరాస్తి అమ్మకం "ఎక్కడ ఏది ఉన్నదో అది", "ఎలా ఉన్నది అలా" మరియు "అక్కడ ఏది ఉంటే అది" ప్రాతిపదికన దిగువ పేర్కొనబడిన ఋణగ్రహీతలకు మరియు హామీదారుల నుండి రావలసిన బకాయి మొత్తము, కాంట్రాక్చువల్ రేటు ప్రకారం తదుపరి వడ్డీ మరియు ఇతర ఖర్చులతో రాబట్టుకొనేందుకు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, అమరావతి బ్రాంచి, పల్నాడు జిల్లా వారిచే ఇ–వేలం" ద్వారా ది.27-10-2023 న ఆస్తులను విక్రయించేందుకు నిర్ణయించటమైనది. ధరావత్తు డిపాజిట్ల వివరములు ఈ దిగువ పేర్కొనబడినవి.

1) ఋణగ్రహీత(లు)/ సహ–అర్జీదారు(లు)/ తనఖాదారు(లు)/ హామీదారు(లు)/ సహ–ఋణదారు(లు): 1. మెస్సర్స్ భిస్మిల్లా స్టీల్స్, రిప్రజెంటెడ్ బై ప్రొప్రయిటర్ శ్రీ షేక్ మదర్, చిరునామా : డి.నెం. 8-57-7, మెయిన్‌రోడ్, అమరావతి, గుంటూరు జిల్లా. 2. శ్రీ షేక్ మదర్, తండ్రి: అల్ల బాషా, చిరునామా : డోర్ నెం. 3-65, అమరావతి, అమరావతి మండలం, గుంటూరు. గ్యారెంటర్స్: 1) శ్రీ షేక్ షాజహా బేగమ్, భర్త: షేక్ మదర్, చిరునామా : డోర్ నెం. 3-65, అమరావతి, అమరావతి మండలం, గుంటూరు. 2) శ్రీ షేక్ నజీర్ భాషా, తండ్రి: సుభాని, చిరునామా : డోర్ నెం. 28-79-2, అమరావతి, అమరావతి మండలం, గుంటూరు. రిజర్వుధర మరియు జమచేయవలసిన ధరావతు వివరములు ఈ దిగువ ఇవ్వబడినవి. రిజర్వుధర కంటే తక్కువకు ఆస్తి అమ్మబడదు.
బకాయి మొత్తం : ది.25-09-2023 నాటికి రూ.25,55,706/- (అక్షరాల ఇరవైఐదు లక్షల యాభైఐదు వేల ఏడు వందల ఆరు రూపాయలు మాత్రము) మరియు అదనపు వడ్డీ, ఖర్చులు మరియు ఛార్జీలు.
స్థిరాస్తి వివరములు : ఐటెం నెం.1: గుంటూరు రెవెన్యూ జిల్లా, నరసరావుపేట రిజిస్ట్రేషన్ జిల్లా, అమరావతి సబ్ జిల్లా, అమరావతి గ్రామ పంచాయితీ, అమరావతి గ్రామము గ్రామకంటం వార్డ్ నెం.3, డోర్ నెం.65 నందు గల 114-3/4 చ.గ.లు నందుగల స్థలములో 848 చ.అ.లు పెంకుటిల్లు హద్దులు: తూర్పు: మారుటూరి లలితాంబకు చెందిన స్థలము 37 1/2 అడుగులు, దక్షిణం: సర్కార్ బజార్ 28 1/2 అడుగులు, పడమర: సాదినేని సాంబశివరావుకు చెందిన స్థలము 37 అడుగులు. ఉత్తరం: గాలి నరసింహారావుకు చెందిన స్థలము 2వ ఐటెమ్ స్థలము 27 అడుగులు. ఈ సరిహద్దులలో 848 చ.అ.లు పెంకుటిల్లు ఇంటితో డోర్ నెం. 114/3/4 చ.గ.ల స్థలము.
ఐటెంనెం.2: డిటో గ్రామము, పంచాయితీ, డిటో గ్రామము, డిటో డోర్ నెం. స్థలమునకు హద్దులు: తూర్పు: మారుటూరి లలితాంబకు చెందిన స్థలం, 15 అడుగులు; దక్షిణం: 1వ ఐటెంకు చెందిన స్థలము 3 అడుగులు, పడమర: గాలి నరసింహారావుకు చెందిన స్థలము 15 అడుగులు, ఉత్తరం: 3వ ఐటెంకు చెందిన స్థలము 3 అ.లు. ఈ సరిహద్దులలో 5 చదరపు గజాల స్థలం.
ఐటెంనెం.3: డిటో గ్రామము, పంచాయితీ, డిటో గ్రామము, డిటో డోర్ నెం. గల స్థలమునకు హద్దులు: తూర్పు: మారుటూరి లలితాంబకు చెందిన స్థలము 27 అడుగులు, దక్షిణం: 2వ ఐటెంకు చెందిన స్థలము 3 అడుగులు మరియు గాలి నరసింహారావు చెందిన స్థలము 16 అడుగులు, పడమర: గుంటూరు సీతారామంజనేయులుకు చెందిన స్థలము 26 అడుగులు, ఉత్తరం: సర్కార్ గల్లీ బజార్ 17 అడుగులు.
ఐటెం నెం.4: గుంటూరు జిల్లా, గుంటూరు జిల్లా పరిషత్, నరసరావుపేట జిల్లా, అమరావతి ఉప జిల్లా, అమరావతి మండల పరిషత్, అమరావతి గ్రామము డోర్ నెం. 256/ఎ/1ఎ2 దీనిలో 13.17 చ.గ. విస్తీర్ణములో భూమి షెడ్యూలు ఆస్తికి హద్దులు: తూర్పు: కొతపరపు వెంకట వీరాస్వామి చెందిన 82 అడుగులు, దక్షిణం: సర్కార్ బజార్ 14.5 అడుగులు, పడమర: షేక్ మదార్ మొదలైన వారి కాంపౌండ్ వాల్ 81.5 అడుగులు, ఉత్తరం: గల్లీ బజార్ 14.5 అడుగులు. ఈ సరిహద్దులలో 131.7 చ.గ.ల ఇంటి స్థలం వరకు భూమి ఉంది.
ఐటెం నెం.5: గుంటూరు జిల్లా, గుంటూరు జిల్లా పరిషత్, నరసరావుపేట జిల్లా, అమరావతి ఉప జిల్లా, అమరావతి మండల పరిషత్, అమరావతి గ్రామము డోర్ నెం. 256/ఎ/1ఎ2 పాత డోర్ నెం. 3-51 అసెస్‌మెంట్ నెం. 3938 42.1 చ.గ. స్థలము అంటే షెడ్యూలు చేయబడిన ఆస్తి, ద్వారా పరిమితమైంది. తూర్పు: ఉద్దేశించిన తనఖా స్థలం 16.4 అడుగులు, దక్షిణం: ఉద్దేశించిన తనఖా స్థలం 23 అడుగులు, పడమర: ఉద్దేశించి తనఖా స్థలం 16.4 అడుగులు, ఉత్తరం: ఉద్దేశించిన తనఖా స్థలం 23.6 అడుగులు. ఈ సరిహద్దులలో 42.1 చ.గ.ల విస్తీర్ణములో ఉన్న ఇంటి స్థలములో టైల్ ఇల్లు.
ఐటెం నెం.6: గుంటూరు జిల్లా, గుంటూరు జిల్లా పరిషత్, నరసరావుపేట జిల్లా, అమరావతి ఉప జిల్లా, అమరావతి మండల పరిషత్, అమరావతి గ్రామము డోర్ నెం. 256/ఎ/1ఎ2 డోర్ నెం. 8-79 అసెస్‌మెంట్ నెం. 1617/2015-16తో 44 చ.గ.ల స్థలములో భూమి ఆస్తికి హద్దులు: తూర్పు: గాదె వెంకయ్య స్థలం 11.6 అడుగులు, దక్షిణం: పంచాయితీ బజార్ 34 అడుగులు, పడమర: పంచాయితీ బజార్ 11.9 అడుగులు, ఉత్తరం: షేక్ అరిపుల్లా స్థలం 34 అడుగులు. ఈ సరిహద్దులలో 44 చ.గ.ల స్థలములో టైల్ ఇల్లు ఉన్నది.

రిజర్వుధర : రూ.44,09,000/- ధరావత్తు సొమ్ము : రూ.4,40,900/- బిడ్ పెంపుదల : రూ44,100/-

2) ఋణగ్రహీతలు : 1. శ్రీ దామర్ల వెంకట భార్గవ్, తండ్రి: సుబ్బయ్య,2-4-11, విజయవాడ రోడ్డు, అమరావతి, గుంటూరు. 2. శ్రీ గాదె నాగేశ్వరరావు, హెచ్ నెం.8-78, కందిపప్పు మిల్లు దగ్గర, అమరావతి, పల్నాడు జిల్లా-522020.
రిజర్వుధర మరియు జమచేయవలసిన ధరావతు వివరములు ఈ దిగువ ఇవ్వబడినవి. రిజర్వుధర కంటే తక్కువకు ఆస్తి అమ్మబడదు.
బకాయి మొత్తం : ది.25-09-2023 నాటికి రూ.34,89,272.89 (అక్షరాల ముప్పైనాలుగు లక్షల ఎనభైతొమ్మిది వేల రెండు వందల డెబ్బైరెండు రూపాయలు మరియు ఎనభై తొమ్మిది పైసలు మాత్రము) మరియు అదనపు వడ్డీ, ఖర్చులు మరియు ఛార్జీలు.
స్థిరాస్తి వివరములు : ఎ) షెడ్యూల్–ఎ: గుంటూరు జిల్లా, నల్లపాడు సబ్ జిల్లా, గుంటూరు మునిసిపల్ కార్పొరేషన్ ఏరియా, గుంటూరు సిటీ, రాజరాజేశ్వరిపురం, స్వామి థియేటర్ దగ్గర, నల్లపాడు గ్రామం, డి.నెం.53/బి, పట్టా నెం.603, బ్లాక్ నెం.16, మునిసిపల్ వార్డ్ నెం.18, డోర్ నెం.3-4-343 & 3-4-236/1 నందలి 3220.1/2 చ॥గ॥ల విస్తీర్ణములో గల "కాంచన టవర్స్" అపార్ట్‌మెంట్‌నకు హద్దులు: దీనికి హద్దులు : తూర్పు : 30అ॥ల వెడల్పు గల మునిసిపాలిటీ రోడ్డు-173.6అ॥లు, దక్షిణం : యేరువ బస్వేసమ్మ యొక్క ఆస్తి-76అ॥లు, కందె అంజనేయులు ఆస్తి-64అ॥లు అక్కడినుండి 140 అ॥లు, పడమర : 30అ॥ల వెడల్పు గల మునిసిపాలిటీ రోడ్డు-240.6అ॥లు, ఉత్తరం : రింగు రోడ్డు-140 అ॥లు.
బి) షెడ్యూల్–బి: పైన తెలిపిన వాటి ఆస్తిలో "కాంచన టవర్స్" నందలి 2వ అంతస్తులోని 35.78 చ॥గ॥ల లేదా 29.89 చ॥మీ॥ల అవిభాజిత మరియు అనిర్దేశిత విస్తీర్ణము నందలి 1017 చ॥అ॥ల ప్లింత్ ఏరియా గల ఫ్లాట్ నెం.216కు హద్దులు: దీనికి హద్దులు : తూర్పు : ఉమ్మడి వరండా, పడమర : శూన్యాకాశము, ఉత్తరం : శూన్యాకాశము, దక్షిణం :ఉమ్మడి వరండా..

రిజర్వుధర : రూ.37,98,000/- ధరావత్తు సొమ్ము : రూ.3,79,800/- బిడ్ పెంపుదల : రూ.38,000/-

3) ఋణగ్రహీతలు: 1) మెస్సర్స్ దాదా ఫర్నిచర్ ఫైర్ అండ్ ఉడ్ వర్క్స్ తరుపున యజమాని శ్రీమతి షేక్ రజియా బేగం, డి.నెం.7-6/9, గ్రౌండ్ ఫ్లోర్, గోపాల్ నగర్, అమరావతి, గుంటూరు జిల్లా. 2) శ్రీమతి షేక్ రజియా బేగం, డి.నెం.7-6/9, గ్రౌండ్ ఫ్లోర్, గోపాల్ నగర్, అమరావతి, గుంటూరు జిల్లా. హామీదారులు: 1) శ్రీ షేక్ దాదావలి, తండ్రి: బాజావలి, డి.నెం.8-23, గోపాల్ నగర్, అమరావతి, గుంటూరు జిల్లా-522020.
రిజర్వుధర మరియు జమచేయవలసిన ధరావతు వివరములు ఈ దిగువ ఇవ్వబడినవి. రిజర్వుధర కంటే తక్కువకు ఆస్తి అమ్మబడదు.
బకాయి మొత్తం : ది.25-09-2023 నాటికి రూ.53,37,306.13 పై॥ (అక్షరాల యాభైమూడు లక్షల ముప్పైఏడు వేల మూడు వందల ఆరు రూపాయలు మరియు పైసలు పదమూడు మాత్రము) మరియు అదనపు వడ్డీ, ఖర్చులు మరియు ఛార్జీలు. రిజర్వుధర మరియు జమచేయవలసిన ధరావతు వివరములు ఈ దిగువ ఇవ్వబడినవి. రిజర్వుధర కంటే తక్కువకు ఆస్తి అమ్మబడదు.
స్థిరాస్తి వివరములు : ఎ) న్యూ గుంటూరు మునిసిపల్ కార్పొరేషన్, అగతవరప్పాడు, బసవతారకరామ నగర్ నుండి మద్దిరాల కాలని రోడ్డు,బిఎస్ఎన్ఎల్ క్వార్టర్స్ దగ్గర, డి.నెం.90/బి1/ఎ, రీసర్వే తరువాత డి.నెం.90/బి1/బి నందు షేక్ దాదావలికి చెందిన 450 చ॥గ॥ల విస్తీర్ణము గల ఖాళీ స్థలమునకు సంబంధించిన యావదాస్తి. దీనికి హద్దులు : తూర్పు : డి.నెం.90/బి/సి నందలి కంభం మెట్టు రామ సత్యనారాయణ యొక్క స్థలం, దక్షిణం : పులివర్తి దిబ్బయ్యకు చెందిన ఆస్తి, పడమర : కొమ్మరాజు సూర్య ప్రకాశరావుకు చెందిన మిగిలిన ఆస్తి, ఉత్తరం :25 అ॥ల వెడల్పు గల రోడ్డు. ఈ హద్దుల మధ్య 450 చ॥గ॥ల విస్తీర్ణము గల స్థలం.

రిజర్వుధర : రూ.54,00,000/- ధరావత్తు సొమ్ము : రూ.5,40,000/- బిడ్ పెంపుదల : రూ.54,000/-

విక్రయమునకు సంబంధించిన నియమ నిబంధనల వివరములకు దయచేసి బ్యాంక్ సంబంధించిన లింక్ www.unionbankofindia.com /https://www.ibapi.in ను దర్శించగలరు.

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్ 2002 లోని రూలు 8(6)/రూలు 9(1) అనుసరించి చట్టబద్ధమైన 30 రోజుల అమ్మకం నోటీసు. చెల్లించవలసిన బకాయిలను పూర్తిగా చెల్లించని సందర్భంలో పైన తెలిపిన తేదీన ఇ-వేలం అమ్మకము నిర్వహణ గురించి సదరు ఋణం తీసుకున్న ఋణగ్రహీతలు మరియు హామీదారులకు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని 8(6)/రూలు 9(1) క్రింద దీనిని నోటీసుగా పరిగణించవలెను.

ప్రదేశం : అమరావతి, తేది : 25-09-2023 — సం/- చీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, అమరావతి బ్రాంచి.

ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్
డి.నెం. 5-37-193/194/195, 4వ లైను, బ్రాడీపేట, గుంటూరు-522002.
ఫోన్: 0863 - 2241840, 2261362. Email: iob0123@iob.in

స్థిరాస్తుల అమ్మకం కొరకు ఈ–వేలం యొక్క ప్రకటన

(సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 8(6)లోని నిబంధనలతో చదువుకోవలసిన సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకము కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన)

సెక్యూర్డ్ క్రెడిటార్ ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్ వారికి దిగువ తెలిపిన ఋణగ్రహీతలు / తనఖాదారులు వారు ది. 31-08-2023 నాటికి చెల్లించవలసిన బకాయి మొత్తము రూ. 9,49,65,800.12/- (అక్షరాల తొమ్మిది కోట్ల నలభై తొమ్మిది లక్షల అరవై ఐదు వేల ఎనిమిది వందల రూపాయల పన్నెండు పైసలు మాత్రమే) మరియు వడ్డీ, కాస్ట్ వసూలు కొరకు సెక్యూర్డ్ క్రెడిటార్ అయిన ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్, బ్రాడీపేట బ్రాంచి యొక్క అధీకృత అధికారి వారిచే స్వాధీనత పరుచుకోబడిన బ్యాంక్ తనఖా అధీనంలో నున్న దిగువ వివరించిన స్థిరాస్తి "ఎక్కడ ఎలా వున్నది అలాగే" "ఏది ఎలా వుంటే అలాగే" మరియు "అక్కడ ఏది ఉన్నదో అది" పద్ధతి పై తేది. 12-10-2023న విక్రయించుడినని యావన్మంది ప్రజానీకమునకు మరియు ప్రత్యేకంగా ఋణగ్రహీత (లు) మరియు హామీదారు(లు)కు ఇందుమూలముగా సూచించుటమైనది.

సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 (2002 యొక్క నెం. 54) క్రింద బ్యాంకు తనఖా పెట్టిన స్థిరమైన ఆస్తి/ఆస్తుల అమ్మకం మరియు ఇందుమూలంగా యావన్మందికి తెలియజేయునది ఏమనగా ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్ అధీకృత అధికారి గారు దిగువ ఋణం సొమ్ము వసూలు కొరకు, బ్యాంకుకు రావలసిన బకాయిలు మరియు దిగువ తెలిపిన వడ్డీతో సహా రాబట్టుకొనుటకు దిగువ ఆస్తులను "ఎక్కడ ఉన్నది అక్కడ అలాగే" & "ఏది ఉంటే అది అలాగే" అను పద్ధతిలో అమ్మకం చేసే హక్కుతో సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని సెక్షన్ 13(2) ప్రకారం జారీచేసిన నోటీసును అనుసరించి స్వాధీనం చేసుకున్నారు. సదరు బకాయిలు మరియు రావలసిన సొమ్మును చెల్లించనందున, దిగువ సంతకందారు సదరు చట్టంలోని సెక్షన్ 13(4) ప్రకారం సంక్రమించిన అధికారములతో బ్యాంకుకు రావలసిన బకాయి సొమ్ములు మొత్తం రాబట్టుకొనుటకు సదరు ఆస్తి అమ్మకం చేయుటకు నిర్ణయించినారు. దిగువ సంతకందారు వెబ్ పోర్టల్ https://www.mstcecommerce.com/auctionhome/ibapi నందు గల ఈ–వేలం ప్లాట్‌ఫారం పై సదరు అమ్మకంను నిర్వహించెదరు.

ఋణగ్రహీత : మెస్సర్స్ లక్ష్మీ లావణ్య కోల్డ్ స్టోరేజి ప్రై.లి., (CIN No. U74999AP2009PTC064783) రిజిస్టర్డ్ ఆఫీస్ : డి.నెం. 3-29-39/34ఎ, కృష్ణ నగర్, 7వ లైన్, గుంటూరు, ఏపీ – 522006. తనఖాదారులు / హామీదారులు : 1) శ్రీ ఆతుకూరి సత్యనారాయణ, తండ్రి : పెద రాఘవయ్య, డి.నెం. 3-29-39/34ఎ, కృష్ణ నగర్, 7వ లైన్, గుంటూరు, ఏపి-522006. 2) శ్రీ ఆతుకూరి సాంబశివరావు, తండ్రి : సత్యనారాయణ, డి.నెం. 3-29-39/34ఎ, కృష్ణ నగర్, 7వ లైన్, గుంటూరు, ఏపి-522006. 3) శ్రీమతి ఆతుకూరి నాగేశ్వరమ్మ, భర్త : ఎ. సత్యనారాయణ, డి.నెం. 3-29-39/34ఎ, కృష్ణ నగర్, 7వ లైన్, గుంటూరు, ఏపీ-522006. 4) శ్రీ ఆతుకూరి రాఘవరావు, తండ్రి : ఎ. సత్యనారాయణ, డి.నెం. 3-29-39/34ఎ, కృష్ణ నగర్, 7వ లైన్, గుంటూరు, ఏపి-522006. 5) శ్రీ వెంకటరెడ్డి చల్లా, తండ్రి : వీరారెడ్డి, పంచాయితీ ఆఫీస్ దగ్గర, నల్లపాడు పోస్ట్, గుంటూరు జిల్లా, ఏపీ-522005. 6) శ్రీ మైలపల్లి సోమయ్య, తండ్రి : నైదయ్య, డి.నెం. 9-209, వేంకటేశ్వరస్వామి గుడి దగ్గర, పులిపాడు గ్రామం, గురజాల మండలం, పల్నాడు జిల్లా, ఏపీ-522415. 7) శ్రీ కొత్త వెంకట మల్లికార్జునరావు, తండ్రి : కొత్త చిన్న రాఘవయ్య, డి.నెం. 4-13-117/7. 2వ లైన్, అంజనేయపేట, కొరిటిపాడు, గుంటూరు , ఏపి – 522007. 8) శ్రీ కోటా వెంకట రామయ్య, తండ్రి : మునలయ్య, డి.నెం. 7-163, పులిపాడు గ్రామం, గురజాల మండలం, పల్నాడు జిల్లా, ఏపి-522415.

NPA తేది : 31-05-2018	డిమాండ్ నోటీస్ తేది : 07-09-2020
డిమాండ్ నోటీసు నందు పేర్కొన్న బకాయి : తేది : 06-09-2020 నాటికి రూ. 7,45,97,013/- + తదుపరి వడ్డీ, కాస్ట్స్, ఇతర ఖర్చులు	
స్వాధీనత నోటీసు తేది : 30/01/2021	
స్వాధీనత నోటీసు నందు పేర్కొన్న బకాయి : తేది : 30-01-2021 నాటికి రూ. 7,79,26,927/- + తదుపరి వడ్డీ, కాస్ట్స్, ఇతర ఖర్చులు	

స్థిరాస్తి వివరములు :

ఐటమ్ నెం.1 : ప్రాపర్టీ ఓనర్ : మెస్సర్స్ లక్ష్మీ లావణ్య కోల్డ్ స్టోరేజి ప్రై.లి., శ్రీ ఆతుకూరి సత్యనారాయణ, మేనేజింగ్ డైరెక్టర్ పేరిట గుంటూరు జిల్లా, గుంటూరు సబ్ డిస్ట్రిక్ట్ పరిధిలోని ఏటుకూరు గ్రామ పంచాయితీ ఏరియాలోని ఏటుకూరు గ్రామం, డి.నెం. 3, యం.ఆర్.ఓ. ఆఫీస్, రీసర్వే డి.నెం.3/2 మరియు 4 నందు మొత్తం య. 1.81 సెంట్లలోని ఎకరా 1.3575 సెంట్ల విస్తీర్ణంలోని భూమికి హద్దులు : తూర్పు : మెట్టుపాటి నిర్మల గారి భూమి, దక్షిణం : ఆలపాటి అంజయ్య గారి భూమి, పడమర : సర్కార్ డొంక, ఉత్తరం : సర్కారు డొంక. ఈ సరిహద్దుల్లో మొత్తం ఎకరా 1.3575 సెంట్ల విస్తీర్ణంలో ఆస్తి అన్ని సౌలభ్యములతో పాటు.

రిజర్వు ధర : రూ. 1,91,97,000/- ధరావత్తు : రూ. 19,19,700/- బిడ్ పెంపుదల : రూ. 1,00,000/-

ఐటమ్ నెం.2 : ప్రాపర్టీ ఓనర్ : శ్రీ కొత్త వెంకట మల్లికార్జునరావు గారి పేరిట గుంటూరు జిల్లా, గుంటూరు సబ్ డిస్ట్రిక్ట్ పరిధిలోని గుంటూరు కొత్త మునిసిపల్ ఏరియా లోని గుంటూరు గ్రామం, డి.నెం. 646/ఎ1 నందు 1113 చ॥గ॥ విస్తీర్ణంలోని పడమర వైపున గల 551.75 చ॥గ॥ల విస్తీర్ణంలోని భూమికి హద్దులు : : తూర్పు : ఇతరుల భూమి, దక్షిణం : నీటి పైపుల యొక్క భూమి, పడమర : నల్లమేకల సత్యం గారి భూమి, ఉత్తరం : నల్లమేకల సురేష్ బాబు గారి భూమి, ఈ సరిహద్దుల్లో మొత్తం 551.75 చ॥గ॥ విస్తీర్ణంలోని ఆస్తి సౌలభ్యములతో పాటు.

రిజర్వు ధర : రూ. 35,31,300/- ధరావత్తు : రూ. 3,53,130/- బిడ్ పెంపుదల : రూ. 1,00,000/-

ఐటమ్ నెం.3 : ప్రాపర్టీ ఓనర్ : శ్రీ ఆతుకూరి సత్యనారాయణ, శ్రీమతి ఆతుకూరి నాగేశ్వరమ్మ, శ్రీ ఆతుకూరి సాంబశివరావు, శ్రీ ఆతుకూరి రాఘవరావు గార్ల పేరిట గుంటూరు జిల్లా, నల్లపాడు సబ్ డిస్ట్రిక్ట్ పరిధిలోని గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్, డి.నెం. 178/సి/1ఎ నందు గల భూమికి హద్దులు : : తూర్పు : 30 అ॥ వెడల్పుగల జాయింట్ దారి – 160 అ॥, దక్షిణం : ఎ.సత్యనారాయణ గారి ఆస్తి – 110 అ॥, పడమర : 10 అ॥ వెడల్పుగల జాయింట్ దారి – 160 అ॥, ఉత్తరం : ఇతరుల ఆస్తి – 110 అ॥. ఈ సరిహద్దుల్లో మొత్తం 1956.4/9 చ॥గ॥ లేదా 1635.68 చ॥మీ॥ ఖాళీ స్థలంలోని అన్ని సౌలభ్యములతో పాటు.

రిజర్వు ధర : రూ. 1,81,81,200/- ధరావత్తు : రూ. 18,18,120/- బిడ్ పెంపుదల : రూ. 1,00,000/-

ఐటమ్ నెం.4 : ప్రాపర్టీ ఓనర్ : శ్రీ ఆతుకూరి సత్యనారాయణ గారి పేరిట గుంటూరు జిల్లా, నల్లపాడు సబ్ డిస్ట్రిక్ట్ పరిధిలోని గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్, డి.నెం. 178/సి/2 నందు గల ఆస్తికి హద్దులు : తూర్పు : జాయింట్ దారి – 30 అ॥, దక్షిణం : సర్కారు డొంక – 110 అ॥, పడమర : 10 అ॥ వెడల్పుగల జాయింట్ దారి – 30 అ॥, ఉత్తరం : ఇతరుల ఆస్తి – 110 అ॥. ఈ సరిహద్దుల్లో మొత్తం 366.2/3 చ॥గ॥ లేదా 306.53 చ॥మీ॥ ఖాళీ స్థలంలోని అన్ని సౌలభ్యములతో పాటు.

రిజర్వు ధర : రూ. 33,73,400/- ధరావత్తు : రూ. 3,37,340/- బిడ్ పెంపుదల : రూ. 1,00,000/-

ఐటమ్ నెం.5 : ప్రాపర్టీ ఓనర్ : శ్రీ చల్లా వెంకటరెడ్డి గారి పేరిట గుంటూరు జిల్లా, నల్లపాడు సబ్ డిస్ట్రిక్ట్ పరిధిలోని అంకిరెడ్డిపాలెం పంచాయితీ ఏరియా లోని అంకిరెడ్డిపాలెం గ్రామం, డి.నెం. 24, వీజీటీయం ఉడా పరిధిలోని ఆస్తి ఫైల్ నెం. ఇ2/112/2002, ప్లాట్ నెం. 502 నందు 200 చ॥గ॥ల విస్తీర్ణంలోని ఆస్తికి హద్దులు : తూర్పు : ప్లాట్ నెం. 487 కి చెందిన సైటు – 34 అ॥, దక్షిణం : ప్లాట్ నెం. 501 కి చెందిన సైటు – 53 అ॥, పడమర : 40 అ॥ వెడల్పుగల రోడ్డు – 34 అ॥, ఉత్తరం : ప్లాట్ నెం. 503 కి చెందిన సైటు – 53 అ॥. ఈ సరిహద్దుల్లో మొత్తం 200 చ॥గ॥ లేదా 167.22 చ॥మీ॥ ఖాళీ స్థలంలోని అన్ని సౌలభ్యములతో పాటు.

రిజర్వు ధర : రూ. 12,80,000/- ధరావత్తు : రూ. 1,28,000/- బిడ్ పెంపుదల : రూ. 1,00,000/-

ఐటమ్ నెం.6 : ప్రాపర్టీ ఓనర్ : శ్రీ చల్లా వెంకటరెడ్డి గారి పేరిట గుంటూరు జిల్లా, నల్లపాడు సబ్ డిస్ట్రిక్ట్ పరిధిలోని అంకిరెడ్డిపాలెం పంచాయితీ ఏరియా లోని అంకిరెడ్డిపాలెం గ్రామం, డి.నెం. 25, వీజీటీయం ఉడా ఎల్.పి. నెం. 4/2006, ప్లాట్ నెం. 535 నందు 324 చ॥గ॥ల విస్తీర్ణంలోని ఆస్తికి హద్దులు : తూర్పు : ప్లాట్ నెం. 534 కి చెందిన సైటు – 55 అ॥, దక్షిణం : 60 అ॥ వెడల్పుగల రోడ్డు – 53 అ॥, పడమర : 40 అ॥ వెడల్పుగల రోడ్డు – 55 అ॥, ఉత్తరం : ప్లాట్ నెం. 536 కి చెందిన సైటు – 53 అ॥. ఈ సరిహద్దుల్లో మొత్తం 324 చ॥గ॥ లేదా 270.89 చ॥మీ॥ ఖాళీ స్థలంలోని అన్ని సౌలభ్యములతో పాటు.

రిజర్వు ధర : రూ. 24,62,400/- ధరావత్తు : రూ. 2,46,240/- బిడ్ పెంపుదల : రూ. 1,00,000/-

ఐటమ్ నెం.7 : ప్రాపర్టీ ఓనర్ : శ్రీ ఆతుకూరి సత్యనారాయణ, శ్రీమతి ఆతుకూరి నాగేశ్వరమ్మ, శ్రీ ఆతుకూరి సాంబశివరావు, శ్రీ ఆతుకూరి రాఘవరావు గారి పేరిట గుంటూరు జిల్లా, నల్లపాడు సబ్ డిస్ట్రిక్ట్ పరిధిలోని గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్, డి.నెం. 178/సి/1ఎ నందు గల భూమికి హద్దులు : : తూర్పు : 30 అ॥ వెడల్పుగల జాయింట్ దారి – 190 అ॥, దక్షిణం : ఎ.సత్యనారాయణ గారి ఆస్తి – 110 అ॥, పడమర : 10 అ॥ వెడల్పుగల జాయింట్ దారి – 190 అ॥, ఉత్తరం : ఆతుకూరి సత్యనారాయణ గారి ఆస్తి హెచ్.యు.ఎఫ్ & ఇతరుల ఆస్తి – 110 అ॥. ఈ సరిహద్దుల్లో మొత్తం 2323 చ॥గ॥ లేదా 1942.26 చ॥మీ॥ ఖాళీ స్థలంలోని అన్ని సౌలభ్యములతో పాటు.

రిజర్వు ధర : రూ. 2,15,87,500/- ధరావత్తు : రూ. 21,58,750/- బిడ్ పెంపుదల : రూ. 1,00,000/-

ఐటమ్ నెం.8 : ప్రాపర్టీ ఓనర్ : శ్రీ మైలాపలి సోమయ్య గారి పేరిట గుంటూరు జిల్లా, కొరిటిపాడు సబ్ డిస్ట్రిక్ట్ పరిధిలోని గోరంట్ల గ్రామ పంచాయితీ పరిధిలోని గోరంట్ల గ్రామం, డి.నెం. 102/2 నందు ప్లాట్ నెంబర్లు: 5,6 నందు 506.6/9 చ॥గ॥ల విస్తీర్ణంలోని ఆస్తికి హద్దులు : తూర్పు : కొమ్మినేని మరియు ఇతరుల భూమి – 80 అ॥, దక్షిణం : ప్లాట్ నెం. 7 కి చెందిన సైటు – 57 అ॥, పడమర : 30 అ॥ వెడల్పుగల రోడ్డు – 80 అ॥, ఉత్తరం : ప్లాట్ నెం. 4 కి చెందిన సైటు – 57 అ॥. ఈ సరిహద్దుల్లో మొత్తం 506.6/9 చ॥గ॥ లేదా 424 చ॥మీ॥ ఖాళీ స్థలంలోని అన్ని సౌలభ్యములతో పాటు.

రిజర్వు ధర : రూ. 1,86,50,600/- ధరావత్తు : రూ. 18,65,060/- బిడ్ పెంపుదల : రూ. 1,00,000/-

వేలం తేది మరియు సమయం : తేది. 12-10-2023, ఉ॥ 10.00 గం॥ నుండి మ॥ 12.00 గం॥ల వరకు మరియు వేలం పూర్తి అయ్యే వరకు ప్రతి 10 ని॥ లకు ఒక సారి ఆటోమేటిక్ ఎక్స్టెన్షన్ ఉండును. ప్లాట్‌ఫామ్: https://www.mstcecommerce.com/auctionhome/ibapi.

ధరావతు చెల్లించువిధానం : ఉద్దేశించిన బిడ్డర్లు / కొనుగోలు దారులు వారి మొబైల్ నెంబరు మరియు ఇ-మెయిల్ ఐడి ని ఉపయోగించి https://www.mstcecommerce.com/auctionhome/ibapi పోర్టల్‌లో నమోదు చేసుకోవాలి. ఇంకా అవసరమైన కెవైసి పత్రాలను అప్‌లోడ్ చేయాలని వారు అభ్యర్థించారు. కెవైసి పత్రాలు ధృవీకరించబడిన తర్వాత ఇ – వేలం సేవా ప్రదాత (2 పని రోజులు పట్టవచ్చు) ఉద్దేశించిన బిడ్డర్లు / కొనుగోలు దారులు తమ గ్లోబల్ EMD వాలెట్ ఖాతాలో ఆన్‌లైన్ మోడ్‌ను ఉపయోగించి EMD మొత్తాన్ని ది. 11-10-2023 లోపు సాయంత్రం 4.00 గం. లకు బదిలీ చేయవలెను.

బిడ్ పెంపుదల మొత్తం: రూ. 1,00,000/-(ఒక్కొక్క ఆస్తికి) బ్యాంకుకు తెలియవచ్చినంత వరకు ఎలాంటి ఇంచుబాటములు (ఎన్కంబరెన్స్) : లేదు

ఆస్తుల తనిఖీ తేదీ మరియు సమయం : ముందుగా బ్యాంకు వారి అనుమతి తీసుకొని బ్యాంకు పనివేళలలో తేది. 03-10-2023 నుండి

EMD తో BID కోసం ఆన్‌లైన్ అప్లికేషన్ సమర్పించు తేది 30.09.2023 నుండి

EMD తో BID కోసం ఆన్‌లైన్ అప్లికేషన్ సమర్పించుటకు చివరితేది 11.10.2023, సా॥ 4.00 గం.లకు ముందు

*ప్రభుత్వ స్థానిక పన్నులు (ఆస్తులకు సంబంధించిన స్థానిక పన్నులు, ప్రోపర్టీ టాక్స్, వాటర్, డ్రైనేజ్, నిర్వహణ ఛార్జీలు, ఎలక్ట్రికల్ బిల్స్ మొదలగునవి) పెండింగ్‌లో ఉన్నవి బిడ్డర్ల ద్వారా నిర్ధారించబడాలి. సఫలీకృతులైన బిడ్డరుదారులే భరించాలి.

*చట్టబద్ధ బకాయిలు కన్నా బ్యాంక్ బకాయిలకు ప్రాధాన్యత ఉంటుంది.

అమ్మకం యొక్క వివరణాత్మక నియమ నిబంధనలు మరియు షరతుల కోసం దయచేసి (1) https://www.ibapi.in (2) https://www.mstcecommerce.com/auctionhome/ ibapi or bank's website www.iob.in/e-Auctions.aspx (వెబ్ పోర్టల్ ఈ–ఆక్షన్ సర్వీస్ ప్రొవైడర్) నందు సంప్రదించగలరు.

మరిన్నివివరాలకు సంప్రదించండి : బ్రాంచి మేనేజర్, ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్, బ్రాడీపేట బ్రాంచి, డి.నెం. 5-37-193 / 194/195, 4వ లైన్, బ్రాడీపేట, గుంటూరు - 522002. ఫోన్ నెం.: 0863-2241840, 2261362.

సర్వీస్ ప్రొవైడర్: మెస్సర్స్ MSTC లిమిటెడ్, రిజిస్టర్డ్ ఆఫీస్ : 225-సి, ఎ.జె.సి. బోస్ రోడ్డు, కోల్‌కత్త – 700020. (కాంటాక్ట్ ఫోన్ నెం. & టోల్ ఫ్రీ నెంబర్ : 033-22901004వ ఆపరేషన్ టైమ్ హెల్ప్‌డెస్క్ : ఉ॥ 8.00 గం. నుండి సా॥ 8.00 గం. వరకు

తేది : 22-09-2023, ప్రదేశం : గుంటూరు — సం/- అధీకృత అధికారి, ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్, బ్రాడీపేట బ్రాంచి